# మేడ్ ఫర్ ఈచ్ అదర్

## -సి.ఎన్.చంద్రశేఖర్

"ఈ రోజు విజయ వాళ్లింట్లో మనకు పార్టీ ఇస్తూంది'' అంది సువర్ణ మమతతో.

"అలాగా. ఏమిటి విశేషం''

"ఈ మధ్య ఓ టీవీ వాళ్లు నిర్వహించిన "మేడ్ ఫర్ ఈచ్ అదర్'' కంటెస్ట్‌లో మొదటి బహుమతి విజయకు, ఆమె భర్తకు వచ్చిందట. ఆ సందర్భంగా మనకు పార్టీ ఇస్తుంది. నిన్న నీవు లేవుకదా. నిన్నూ తప్పకుండా రమ్మని చెప్పింది.''

"ఈ రోజు తను లీవులో ఉంది కదూ. సరే వస్తాను. ఎన్ని గంటలకు పార్టీ?''

"సాయంత్రం అయిదు గంటలకు. స్కూలు కాగానే బయలుదేరుదాం. విజయ లేడీస్టాఫ్‌ను మాత్రం పిలిచింది. కాబట్టి నువ్వు దీన్ని అడ్వర్టైజ్ చేయకు'' అంటూ అటుగా వచ్చి సుజాతను చూస్తూ "విజయ నిన్ను పిలిచింది కదా పార్టీకి'' అని అడిగింది అపర్ణ.

"ఎందుకు పిలవదు? మా పక్కిల్లేగా తనది. మీరు విజయ ఇంటికి మాత్రమే కాదు. మా ఇంటికి కూడా రావాలి'' అంది సుజాత.

"అలాగే. దానికేం భాగ్యం. పైగా పక్కిల్లే అంటున్నావు. మరి మీరు వెళ్లలేదా ఆ కాంటెస్ట్‌కు.''

"లేదు. మాకు ఆసక్తి లేదు'' అంది సుజాత.

ఆ రోజు సాయంత్రం ఆ ప్రైవేటు స్కూలులో పనిచేసే లేడీస్టాఫ్ అందరూ విజయ ఇంటికి వెళ్లారు. విజయ తమకు వచ్చిన ట్రోఫీని, అక్కడ తీసుకున్న ఫోటోల్ని అందరికీ చూపించింది.

"వచ్చే నెల చివరి వారంలో టెలికాస్ట్ అవుతుంది మా ప్రోగ్రామ్'' అంది ఎంతో ఎగ్జయిట్‌మెంట్ ఫీలవుతూ.

"అక్కడ ఏ ప్రశ్నలు వేశారు?'' సులోచన ఆసక్తిగా అడిగింది.

"ఏ పూలు ఇష్టం, ఏ రంగు ఇష్టం లాంటి ప్రశ్నలు విడివిడిగా వేశారు. మేము ముందే ఊహించి ఒకే జవాబు సిద్ధం చేసుకున్నాం కనుక ఆలోచించకుండా చెప్పేశాం. అయితే మేము ఊహించని ప్రశ్నలు కూడా కొన్ని అడిగారు. తెలుగులో మీకు ఇష్టమైన హీరోయిన్ ఎవరు అని అడిగారు. హిందీలో ఇష్టమైన హీరో ఎవరు అని అడిగారు. అదృష్టవశాత్తూ ఆయనా అవే జవాబులు చెప్పడంతో మాకు మొదటి బహుమతి వచ్చింది'' అంది విజయ.

"కంగ్రాచ్యులేషన్స్'' అందరూ ఒకేసారి అన్నారు.

తర్వాత భర్త సునోజ్‌ను వాళ్లకు పరిచయం చేసింది విజయ.

"కంగ్రాట్స్ అండీ. యు రిజర్వ్ దిస్ ప్రైజ్'' అంది అపర్ణ అతనితో.

"థాంక్యూ'' అన్నాడు సునోజ్.

అందరికీ స్వీటు, కూల్ డ్రింకు ఇచ్చింది విజయ.

సుజాత అందర్నీ తన ఇంటికి రమ్మని ఆహ్వానించింది. నీట్‌గా ఉన్న ఆమె ఇల్లు అందరికీ నచ్చింది.

"ఏరీ మీ వారు లేరా?'' సులోచన అడిగింది.

"వస్తారు. పిల్లల్ని ట్యూషన్ నుంచి పిలుచుకొని రావడానికి వెళ్లారు.

మీకు ఇబ్బంది కలిగించకుండా ఓ గ్లాసు నిమ్మ రసం ఇస్తాను. ఈజిట్ ఓకే'' అంది విజయ.

"అదే మంచిది. ఇప్పుడే కూల్ డ్రింకు త్రాగాము కనుక కాఫీ వద్దు'' అంది అపర్ణ.

షోకేసు చూస్తున్న సులోచన బొమ్మల వెనక ఓ ప్రక్కగా పెట్టిన ఫోటోఫ్రేమ్ అందుకొంది. ఎవరో రాసిన ఉత్తరాన్ని జెరాక్స్ తీసి లామినేట్ చేయించారు. వద్దనుకుంటూనే ఆ ఉత్తరాన్ని చదవసాగింది.

"ఈ వేసవి సెలవుల్లో నీవు తప్ప మిగిలిన నా పిల్లలందరూ వారి కుటుంబాలతో వచ్చారు. నీవు కూడా వచ్చి ఉంటే బాగుండేదని అందరం అనుకున్నాము. మీ అత్తగారి అనారోగ్యం వల్ల రాలేకపోయావని చెప్పావు. ఇప్పుడు ఆవిడ ఆరోగ్యం ఎలా ఉంది? నీలాంటి సహనశీలి సేవల వల్ల ఆమె తప్పకుండా కోలుకొని ఉంటుంది.

సుజా, వేసవి సరదాగా గడిచింది. ఒకరోజు అందరం కూర్చొని మాట్లాడుకుంటున్నాము. మాటల్లో మన సర్కిల్‌లో ఉత్తమ జంట ఎవరు అన్న టాపిక్ వచ్చింది. గంటసేపు తర్జనభర్జనలు జరిగాక అందరూ ఏకగ్రీవంగా మీ జంటనే ఉత్తమ జంటగా ఎన్నిక చేశారు. అందుకు కారణం మీరు ఒకరికి ఒకరు ఇచ్చుకునే గౌరవం, ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ, పదిమందిలో మీరు తెచ్చుకున్న మంచి పేరు. నా కంటే చిన్నదానివైనా నీ నుంచి నేను కూడా నేర్చుకోవాల్సిన సుగుణాలు నీలో ఎన్నో ఉన్నాయి. తల్లిగా ఎంతో గర్వంగా ఈ మాట అంటున్నాను.''

ఉత్తరం తర్వాతి భాగం లేదు. అంతవరకే లామినేట్ చేయించారు. సులోచన మిగిలిన వాళ్లను దగ్గరకు పిలిచి "నిజమైన ఉత్తమ జంటకు లభించిన అసలైన మెమెంటో ఇది'' అంటూ ఆ ఫ్రేమ్‌ని అందించింది.

"నీ మెమెంటో మాకు చాలా నచ్చింది'' అంది సులోచన.

సుజాత సిగ్గుపడుతూ "నేను వద్దంటున్నా ఆయన ఆ ఉత్తరాన్ని లామినేట్ చేయించి అక్కడ పెట్టారు. రోజూ దాన్నోసారి చదివితే మా మధ్య గొడవలే రావని ఆయన అభిప్రాయం'' అంది.

"మంచి ఆలోచన'' అంది అపర్ణ.

పిల్లలతో లోపలికి వచ్చిన భర్త శ్రీనివాస్‌ను అందరికీ పరిచయం చేసింది సుజాత. చాలా సింపుల్‌గా ఉన్నాడు అతను. అందరితో తమాషాగా, కలుపుగోలుతనంతో మాట్లాడాడు. ఏడు గంటలకు ఆ దంపతుల దగ్గర సెలవు తీసుకొని బయలుదేరారు అందరూ.

***

"హాయ్ సుజాతా. ఏం చేస్తున్నావు?'' అంటూ సుజాత ఇంట్లోకి వచ్చింది విజయ.

"రా విజయా. కూర్చో. రాత్రి మా వారు ఈ నవల చదివారు. చాలా బాగుందని, నన్నూ చదవమని చెప్పారు. ఎటూ ఈ రోజు స్కూలుకు సెలవు కనుక చదువుతూ కూర్చున్నాను'' అంది సుజాత.

"అదేమిటి ఆయన అలా చదవమని నిర్బంధం చేయకూడదు కదా. మనకే చదవాలనిపిస్తే చదవాలి''.

"అది నిర్బంధం కాదు. మనం అన్ని నవలలు చదివేంత టైము మనకు లేదు. కాబట్టి బాగున్నవే చదవగలము. అయితే ఏ నవల బాగుందని మనకెలా తెలుస్తుంది. ఆయన నవలలు ఎక్కువగా చదువుతుంటారు కాబట్టి ఆయన చదివిన వాటిలో బాగున్నవి రికమెండ్ చేస్తారు. నాకూ అభిరుచి ఉంది కాబట్టి చదువుతున్నాను.''

"పిల్లలు ఏరి?'' ఇంట్లోకి చూస్తూ అడిగింది.

"మా అన్నయ్య ఇంటికి వెళ్లారు. ఐడియా. ఎటూ మనిద్దరం ఖాళీగానే ఉన్నాము. మేటీనీకెళ్దామా? ''

"ఆయనకు చెప్పకుండా ఎలా రాను? నాకు

భయం.''

"భయమెందుకు? మనమేం తప్పు చెయ్యడం లేదుగా. అంతేకాదు. ఫోను చేసి చెప్పే వెళ్దాం వాళ్లకూ ఇబ్బంది లేకుండా.''

"అలాగయితే సరే.''


ముందుగా సుజాత శ్రీనివాస్‌కు ఫోన్ చేసి చెప్పింది. అలాగే వెళ్లమనీ, సాయంత్రం తను ఇంటికి వస్తూ పిల్లల్ని పిలుచుకొని వస్తాననీ చెప్పాడు. తర్వాత ఫోను విజయకిచ్చి సునోజ్‌కు చెయ్యమని చెప్పింది. అయితే సునోజ్ ఆఫీసులో లేడని, బయటకు వెళ్లాడని అతని కొలీగ్ చెప్పాడు.

"అయితే ఎలా? మానేద్దామా?'' అని అడిగింది సుజాత.

"ఫర్వాలేదు. వెళ్దాం. నేను పది నిమిషాల్లో రెడీ అయి వస్తాను'' అంటూ తన పోర్షనులోకి వెళ్లింది విజయ. సినిమాకు టికెట్లు తనే కొన్నది సుజాత. వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ఆటోకు తనే డబ్బులు ఇచ్చింది. చేతిలో పర్సున్నా ఒక్కసారి కూడా విజయ తను ఇస్తానని అనకపోవడం సుజాతను ఆశ్చర్యపరిచింది.

***

"సుజాతా. ఈ రోజు నాకు ఎంత సంతోషంగా ఉందో తెలుసా?'' అంది విజయ ఓ రోజు.




"ఏమిటి విశేషం. నెల తప్పావా?''

"ఛ. కాదు. మా ఆయన ఎయిర్‌కూలర్ కొన్నారు.''

"కంగ్రాట్స్. అయినా నువ్వు చాలా అల్పసంతోషివి. ఎయిర్‌కూలర్‌కే ఇంతగా సంతోషపడిపోతున్నావు.''


"సంతోషం అందుకు కాదు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉన్నాయి కదా. నిన్న రాత్రి వేడి వల్ల నాకు నిద్ర పట్టలేదు. నా అవస్థ చూసి ఆయన సాయంత్రం ఎయిర్ కూలర్ తెచ్చేశారు. నువ్వు చెప్పు ఇది ఆనందించే విషయమా కాదా? నేనంటే ఆయనకు ఎంతో ప్రేమ ఉన్నట్లే కదా.''

"అవును. అంతా ఇంతా ప్రేమ కాదు. ఎయిర్ కూలర్ అంత ప్రేమ'' నవ్వుతూ అంది సుజాత రెండు చేతులూ వెడల్పు చేసి చూపిస్తూ.




విజయ వెళ్లిపోయాక సుజాత ఆమె గురించే ఆలోచిస్తూ ఉండిపోయింది. ఇంతలో ఆమెకు గత ఏడాది వేసవిలో ఓ రాత్రి జరిగింది గుర్తుకొచ్చింది.

ఆ రోజు రాత్రి కరెంటు పోయి ఎంతసేపటికీ రాలేదు. తనకు ఫాను లేకపోతే నిద్ర రాదు. పైగా ఒకటే వేడి. మరుసటి రోజు స్కూలు తనిఖీకి ఎవరో అధికారులు వస్తున్నారని, టీచర్లెవరూ లీవు పెట్టకూడదని సర్క్యులర్ జారీ చేశారు ప్రిన్సిపాల్. రాత్రంతా నిద్ర లేకపోతే ఉదయం వంట ఎలా చెయ్యాలి. స్కూల్లో రోజంతా నిలబడి ఎలా పాఠాలు చెప్పాలి అనుకొని ఆందోళనపడసాగింది. పనులన్నీ అయ్యాక మంచంపై పడుకుంది. శ్రీనివాస్ విసనకర్ర తీసుకొని నలుగురికీ గాలి వచ్చేలా విసురుతూ ఉన్నాడు. ఆ గాలికి ఆమె అలసిన శరీ



# అంకితం

సినిమాల్లో కొన్ని క్యారెక్టర్లంటే తారలకి ఎంతో ఇష్టం. 'అర్మాన్'లో నా క్యారెక్టర్ నాకెంతో బాగా నచ్చింది. ఈ సినిమా తర్వాత నేనేమైపోయినా ఫర్వాలేద నిపిస్తోంది. ఆ సినిమాలో నా పాత్ర అంటే నాకెంతో ప్రేమ. ఈ పాత్ర నా అభిమానులతో పాటూ ప్రేక్షకులందరికీ ఎంతో బాగా నచ్చుతుంది అంటోంది సొట్టబుగ్గల ప్రీతీజింతా. 'నా నవ్వే నాకు అసెట్ అంటుంటారు చాలామంది. హాయిగా నవ్వగలిగితే అంతకుమించిన ఆనందం మరోటి ఉండదు' అంటూ నవ్వేసింది ప్రీతీజింతా. ఏ తారైనా తాను నటించే ప్రతి చిత్రంలోని పాత్రని ప్రేమిస్తుంది. కానీ ప్రీతీజింతా మాత్రం ఇంకా ఎక్కువగా స్పందిస్తుంది. పాత్రలో లీనమై నటిస్తుంది.




రానికి వెంటనే నిద్రపట్టింది. ఆ తర్వాత ఎప్పుడో మెలకువ వచ్చి చూస్తే శ్రీనివాస్ ఇంకా విసురు తూనే ఉన్నాడు.

"మీరింకా పడుకోలేదా? టైము ఎంతయింది" అని అడిగింది.

"నాలుగైంది" అన్నాడు.

ఆ మాటకు ఆమె నిద్రమత్తు ఎగిరిపోయింది. "మీరు రాత్రంతా నిద్రపోకుండా ఇలా విసురు తూనే ఉన్నారా?" అని అడిగింది ఆశ్చర్యంగా.

అవునన్నట్టు తలూపాడు.

"ఎందుకండీ ఇంత శ్రమ తీసుకొంటున్నారు. మీ చేయి నొప్పివేయదూ" అంది ప్రేమగా.

"ఫర్వాలేదు. రాత్రంతా నిద్ర లేకపోతే రేపు నీవు పనిచేయలేవు. లీవూ పెట్టలేవు. అనుకుంటే నేను లీవు పెట్టగలను. నా కోసం నీవు ఎంతో కష్టపడి సంపాదిస్తున్నప్పుడు నీ కోసం నేను ఈ మాత్రం కష్టపడటంలో తప్పు లేదు. పైగా నీ కోసం చేసే ఏ పనైనా నాకు ఆనందాన్ని, తృప్తినీ ఇస్తుంది" అన్నాడు శ్రీనివాస్.

ఆ చర్యతో, ఆ మాటతో ఆమెకు అతనిపై ఉన్న ప్రేమ పది రెట్లు పెరిగింది. 'అటువంటి మనిషి కోసం ఎంత కష్టపడినా ఫర్వాలేదు' అనుకుంది మనసులో. ఆ సన్నివేశం గుర్తొచ్చి ఆమె మనసు ఆనందంతో నిండిపోయింది.

***

ఒకరోజు సునోజ్ కేంపుకెళ్లాడని విజయ చెప్తే ఆ రోజు తమ ఇంట్లోనే భోజనం చేయమని, ఆమె ఒక్కదాని కోసం వంట చేయవద్దనీ చెప్పింది సుజాత. విజయ సరేనని ఒప్పుకుంది. కబుర్లు చెప్పుకుంటూ ముందు పిల్లలకు భోజనం పెట్టారు. తర్వాత తామిద్దరూ వడ్డించుకుంటూ తినసాగారు.

"మీ వారు ఆలస్యంగా వస్తారని చెప్పావు. సిని మాకెళ్లారా?" అని అడిగింది విజయ.

"కాదు. వాళ్ల కొలీగ్ కూతురు పెళ్లికి వెళ్లారు. భోజనం అక్కడే చేస్తానని అన్నారు."

భోజనాలయ్యాక అన్నం గిన్నె వైపు చూసి "అయ్యో. ఇంత అన్నం మిగిలిపోయిందే" అంది విజయ.

"అవును. ఆయన రాత్రి ఇంట్లో భోజనం చెయ్య రన్న విషయం మర్చిపోయాను."

"ఇది చూస్తే మీ వారు తిట్టరా?"

"ఎందుకు తిట్టాలి? మనుషుల న్నాక మరుపు ఉండదా? పార బాట్లు చేయరా?"

"మా ఆయనైతే బాగా తిడతారు. పనిష్మెంటుగా ఉదయం ఆ అన్నం నన్ను తినమంటారు. అన్నం వృథా చేయడం నేరం అంటారు ఆయన."

"వృథా చేస్తే నేరమే. మా పనిమనిషి జ్యోతి రెండిళ్ల అవతలే ఉంది. పిల్లలతో చెప్పి పంపిస్తే సంతోషంగా వచ్చి తీసుకెళుతుంది. ఎవరో ఒకరు తింటున్నారు కాబట్టి అది వృథా కాదు అంటారు ఈయన."

"మీ వారిది గొప్ప మనసే."

"అవును" అంది సుజాత గర్వంగా.

"నువ్వు చాలా అదృష్టవంతురాలివి సుజాతా. మీవారు నీకు కావల్సినంత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చారు. మా వారు డబ్బు విషయంలో చాలా జాగ్రత్త మనిషి. ఖర్చు అంటే భయపడతారు. మంచి ఉద్యోగం, మంచి జీతం ఉండి కూడా కొన్ని చిన్న చిన్న కోరికలు తీర్చుకోవడానికి కూడా నోచు కోలేదు నేను. లేనివాళ్లమే అయితే అదో విధంగా అడ్జస్ట్ అయిపోవచ్చు. అన్నీ ఉండీ లేనివాళ్లలా ఉండాలంటేనే బాధ."

"అదేమిటి విజయా. మీవారు నీకు అన్నీ కొనిస్తా రుగా. మొన్నటికి మొన్న ఎయిర్‌కూలర్ కొని చ్చారు నీకు."

"హు. అది షాపులో కొన్నది కాదు. ఆఫీసులో ఉంటే వేలం వేసినట్లు రాసుకొని తక్కువ ఖరీదు చూపించి తెచ్చారు. ఆ లేనితనమే నాకు నచ్చదు. ఊరికే వస్తుందంటే చాలు ఎవరేమనుకొంటారో అని కూడా ఆలోచించకుండా ఆ వస్తువు పొందాలని చూస్తారు. హుందాగా ఆలోచించరు, ప్రవర్తించరు. నీవు సినిమాకు పిలిచిన రోజు నా పర్సులో ఒక్క రూపాయి కూడా లేదంటే నమ్ముతావా? నా జీతం మొత్తం అలాగే బాంకులో వేసేస్తారు. నా దగ్గర డబ్బులుంటే ఖర్చు పెట్టేస్తానని నా చేతికి డబ్బులే ఇవ్వరు.

ఒక్కోసారి పది రూపాయలకు కూడా వెతుక్కునే పరిస్థితి వస్తుంది. నన్ను బాగా చూసుకుంటు న్నారు కదా అని మనసుకు ఎంత సర్దిచెప్పుకొన్నా ఈ విషయంలో ఆయన ప్రవర్తన వల్ల అవమానప డాల్సి వస్తుంది. మీ వారిని చూసైనా ఈయన మారితే బాగుంటుంది" అంది బాధగా.

***

ఆ రోజు గురువారం. శ్రీనివాస్, సుజాత సాయి బాబా గుడికి బయలుదేరారు. సునోజ్ వాళ్లనూ పిలిచారు. గుడిలో రష్‌గా ఉండడంతో కొంత దూరంలో ఉన్న పచ్చికబయలులో కాసేపు కూర్చుందామని శ్రీనివాస్ ప్రతిపాదిస్తే అందరూ కూర్చున్నారు. ఉన్నట్టుండి సునోజ్-

"ఏమిటి మీరు కొండయ్య కూతురి పెళ్లికి అపా ర్ట్‌మెంట్స్‌లో ఉండేవాళ్లు తలా వెయ్యి రూపాయలు

ఇవ్వాలని ప్రపోజ్ చేశారుట'' అని అడిగాడు శ్రీనివాస్‌ని.

"అవును. కొండయ్య బిల్డింగ్ కట్టినప్పట్నుంచీ వాచ్‌మెన్‌గా ఉంటున్నారు. మీరు కొత్తగా వచ్చారు కనుక మీకు అతని గురించి తెలియకపోవచ్చు. కానీ ప్రతి ఒక్కరి మంచి చెడ్డలు చూస్తూ మన పిల్లల్ని ఎంతో ప్రేమగా చూసుకుంటూ బాధ్యత ఎరిగి మసలుతూ ఉన్నాడు. అతని కూతురికి పెళ్లి నిశ్చయమైంది. మనం చేసే ఈ చిన్న సహాయం అతనికి ఎంతో ఉపయోగపడుతుంది'' అన్నాడు శ్రీనివాస్.

"మీరు మీ ఆలోచనల్ని అందరిమీదా రుద్దకండి సార్. వెయ్యి రూపాయలంటే మాటలా? ఎంత కష్ట పడితే మనకు ఆ డబ్బు వస్తుంది'' అన్నాడు సునోజ్.

"చూడండి సునోజ్‌గారూ. నేను అందరూ కంప ల్సరీగా ఇచ్చి తీరాలని చెప్పలేదు. ఎవరికి వీలైతే వాళ్లనే ఇవ్వమన్నాను. ఒకర్ని ఇబ్బంది పెట్టే అల వాటు నాకు లేదు.''

"మరి అందరూ ఇచ్చి మేము మాత్రం ఇవ్వ కుంటే బాగుంటుందా? అందరూ మమ్మల్ని పిసినా రులని అనుకోరా?''

"అన్నీ మీరే ఊహించుకుంటే ఎలా మీతో ఎవ రైనా అలా అంటే మీ ప్రాబ్లమ్స్ వారికి చెప్పి మీరు పిసినారి కాదని చెప్పండి.''

"అసలు ఈ బాధంతా లేకుండా మీరు ఊరక ఉండిపోవచ్చు కదా.''

"మనము ఎవ్వరం ఏమీ ఇవ్వకుండా ఉండిపోతే కొండయ్య బాధపడడా! ఒక్కొక్కరు ఒక్కొక్క వస్తువు ఇచ్చే బదులు అందరూ కలసి ఒక మొత్తంగా అతనికి ఇస్తే ఒక ఖర్చుకు ఉపయోగప డుతుంది. ఒక వ్యక్తికి సహాయం చేయాలనుకో వడం కూడా తప్పా?'' అన్నాడు శ్రీనివాస్ బాధగా.

"తప్పని కాదు. ఇప్పుడు ఉన్నదంతా ఇలా దానాలు చేస్తూపోతే రేపు మనకు అవసరమైతే ఎవరు ఇస్తారు?''

"మీరు మంచిగా ఉంటే ఎందుకు ఇవ్వరు? పోనీ మీరు దాచిపెట్టుకున్నది అలాగే ఉంటుందని ఎలా అనుకొంటారు? రేపు ఏ అనారోగ్యమో వచ్చి అంతా ఖర్చయిపోతే ఏం చేస్తారు? లేదా మీరు డబ్బులు దాచుకున్న బాంకు దివాలా తీస్తే ఏం చేస్తారు?

డబ్బు శాశ్వతం కాదు. మనం చేసే మంచే శాశ్వతం. ఎందుకంటే అది అవసరమైనప్పుడు మనకు సహాయపడుతుంది. అట్లాని మీకున్న దంతా అందరికీ పంచెయ్యమని అనడం లేదు. మన శక్తికొద్దీ కొద్దో గొప్పో తోటివాడికి, అదీ అవస రమున్నవాడికి, ఆ సహాయం విలువ తెలిసిన వాడికి, సహాయం చేస్తే మనకు పోయేదేం లేదు'' అన్నాడు శ్రీనివాస్.

"రష్ తగ్గింది. గుడిలోకి వెళదాం పదండి'' అంది సుజాత వాళ్ల సంభాషణ ఎక్కడికి దారి తీస్తుందో అన్న భయంతో. దేవుడి దర్శనం అయ్యాక గుడి ప్రాంగణంలోనే కూర్చున్నారు.

"మీ దయ వల్ల బాబాను చూడగలిగాను ఈ రోజు. ఆఫీసులో పని వత్తిడి వల్ల నెలకు ఒకసారి కూడా గుడికి రాలేకపోతున్నాను'' అన్నాడు సునోజ్ తృప్తిగా.

"మీరు బాబా భక్తులా'' అని అడాగాడు శ్రీనివాస్ సునోజ్‌ను.

"అవును. ఆయనంటే నాకు ఎంతో భక్తి, నమ్మకం.''

శ్రీనివాస్ మొహంలో నవ్వు చూసి "ఎందుకలా నవ్వుతున్నారు?'' అని అడిగాడు సునోజ్.

"ఆయన మీద అంత నమ్మకం ఉన్నవారు రేపటి గురించి అంతగా ఆలోచించడం నాకు నవ్వు తెప్పించింది. ఇంతలో ఓ తల్లీ కూతురు వచ్చారు గుడిలోకి. సుజాతను, శ్రీనివాస్‌ను చూసి నమస్క రించారు వాళ్లిద్దరూ. వాళ్లతో మాట్లాడి పంపి "ఇక వెళదామా'' అంది సుజాత విజయతో.

"ఎవరు వాళ్లు అంది విజయ లేస్తూ.''

"ఆవిడ భర్త వీళ్లను వదిలేసి వెళ్లిపోయాడు. తను కుట్టుపని చేసుకుంటూ కూతుర్ని చదివిస్తుంది. ఆ అమ్మాయి ఫీజు సుజాత తన జీతం నుంచి ప్రతి నెలా కడుతుంది. ఆ అమ్మాయి హైస్కూలు చదువు అయ్యే వరకు తమ ఫీజు కడతానని సుజాత ఆవిడకు మాట ఇచ్చింది'' అన్నాడు శ్రీని వాస్.

"మాకు వచ్చిన మెమెంటో నిజానికి మీకు చెందా ల్సినది. యు ఆర్ పెర్‌ఫెక్ట్ మేడ్ ఫర్ ఈచ్ అదర్ కపుల్'' అన్నాడు సునోజ్ నిజాయితీగా.

మరుసటిరోజు సునోజ్ వెయ్యి రూపాయలు శ్రీని వాస్‌కు ఇచ్చి కొండయ్యకు అందజేయమన్నాడు.


కొద్దిరోజుల తర్వాత ఒకరోజు విజయ, సుజాత ఇంటికి వచ్చింది.

"రామ్మా కూర్చో'' అన్నాడు శ్రీనివాస్.

"మీ మాటలు మావారిపై బాగా పనిచేశాయి. ఆయనలో మార్పు కనబడుతుంది. మీకు చాలా చాలా థాంక్స్'' అంది సుజాత కృతజ్ఞతగా.

"నాదేముంది. అంతా ఆయన లీల'' అన్నాడు వేలు పైకి చూపిస్తూ.

★




## కొత్తొక వింత

కంప్యూటర్లో చిప్‌ల వాడకం బాగా పెరిగి పోయింది. అయితే మారుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా సన్ మైక్రో సిస్టమ్స్ వారు స్పీడ్ అధికంగా ఉండే మైక్రోచిప్‌ని అభివృద్ధి చేశారు. అంతేకాదండోయ్ ఈ మైక్రోచిప్‌లో ఉండే వైర్లు కూడా చాలా చిన్నవి. పాత చిప్‌ల కంటే ఈ చిప్ వందరెట్లు అధిక వేగం కలిగి ఉంటుందని కంపెనీ వారు చెబుతున్నారు. ఈ చిప్‌లు విజయవంతం అయితే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సంస్థలు ఈ చిప్‌ల కొనుగోలుపై ఆసక్తి చూపుతాయని భావిస్తున్నారు. కొత్తొక వింత ఇంటే ఇదేనేమో. సమాచార, సాంకేతిక పరి జ్ఞానంలో ఇలాంటి కొత్త ఉత్పత్తులు మామూలే అని కంప్యూటర్ నిపుణలంటు న్నారు.

## కొత్త డివిడిలు

విసిపిల్లో సినిమాలు చూసే రోజులు పోయి సీడీలు, వీసీడీలు, ఇప్పుడు డీవీడీలు వినోద ప్రపంచంలోకి ప్రవేశించాయి. పానసో నిక్ కంపెనీ స్మార్ట్ డీవీడీ ప్లేయర్‌ని ఈమధ్యే విడుదలచేసింది. ఈ డీవీడీ ప్లేయర్‌లో ఎన్నో విశిష్టతలున్నాయి. మీకిష్టమైన టీవీ ప్రోగ్రాం లని ఈ డీవీడీలో రికార్డు చేసుకోవచ్చు. ఫోటోలని భద్రపరుచుకోవచ్చు. డిఎంఆర్ ఇ-100హెచ్ మోడల్ డీవీడీ 120గిగా బైట్ల సామర్థ్యం కలిగి ఉంది. కంప్యూటర్‌లో నిల్వ చేసి ఉన్న టిప్, జెపిఇజి ఫోటో ఫైల్స్‌ని ఇందులో స్టోర్ చేసుకుని అవసరమైనప్పుడు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

-శ్రీనివాస్